RNI NO TGTEL/25/A3369

సమస్త ప్రక్షాళనం

తెలుగు దినపత్రిక


ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 187 ఎడిటర్ : జె. భాస్కర్, బుధవారం 04-11-2026 పేజీలు : 04 వెల : 2/-

వందలాది చిన్న సిటీలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చాలి



- ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం
- మెట్రోతో ప్రాంతాల మధ్య అనుసంధానం
- మెట్రోలను భారీగా విస్తరించాం!

మన దేశంలోని వందలాది చిన్న పట్టణాలను ఆర్థిక వృద్ధి కేంద్రాలుగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం పిలుపునిచ్చారు. పట్టణ ప్రాంతాలు కేవలం నివసించే ప్రదేశాలు మాత్రమే కాదని, దేశ ఆర్థిక కార్యకలాపాలకు అవి ప్రధాన కేంద్రాలని ఆయన నొక్కి చెప్పారు. రూ.21,800 కోట్లతో నిర్మించిన పుణె మెట్రో ప్రాజెక్టును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. పింక్ లైన్ అని పిలిచే పూణె మెట్రో లైన్3ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగానే ఆయన పట్టణాభివృద్ధి గురించి ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కూడా పాల్గొన్నారు. "మన పట్టణాలు కేవలం నివసించే ప్రదేశాలు మాత్రమే కాదు. అవి దేశ ఆర్థిక కార్యకలాపాలకు ప్రధాన కేంద్రాలు.



భారీ వర్షాలతో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉంది: ఏపీఎస్డీఎంఏ అలర్ట్

- దక్షిణ కోస్తాంధ్రపై మురసు తీవ్ర తుపాను ప్రభావం
- రానున్న 3 గంటల్లో పలు జిల్లాలకు కుండపోత వర్ష సూచన
- ఆకస్మిక వరదలపై లోతట్టు ప్రాంతాల ప్రజలకు హెచ్చరిక
- పొంగిపొర్లే వాగులు దాటవద్దని అధికారుల విజ్ఞప్తి
- క్రమంగా బలహీనపడనున్న తుపాను, రాత్రికి తగ్గునున్న గాలులు

దక్షిణ కోస్తాంధ్రపై ప్రభావం చూపుతున్న 'మురసు' తీవ్ర తుపాను కారణంగా రానున్న మూడు గంటల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసి, ఆకస్మిక వరదలు సంభవించే ప్రమాదం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) హెచ్చరించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం 'మురసు' తీవ్ర తుపాను గడిచిన 6 గంటల్లో గంటకు 6 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. ఇది బాపట్లకు 40 కి.మీ, ఒంగోలుకు 50 కి.మీ,

మిగతా 2లో

స్థానిక ఎన్నికల ఫలితాలు వస్తున్నాయి.. ఇది సుపరిపాలనకు దక్కిన విజయం

- సుపరిపాలనను చూసే ప్రజలు కూటమికి ఓటేశారని వెల్లడి
- రాజకీయాల కన్నా ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత అని ఉద్ఘాటన
- అమరావతి, పోలవరం పనులను వేగవంతం చేశామని వివరణ
- ప్రజలు మెచ్చే పాలన అందించడమే తమ లక్ష్యమని స్పష్టీకరణ



రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు స్పందించారు. వెలువడుతున్న ఫలితాల్లో అధికార కూటమి స్పష్టమైన ఆధిక్యం దిశగా పయనిస్తోందని తెలిపారు. సాయంత్రానికి పూర్తిస్థాయి ఫలితాలు వెలువడి, మరింత స్పష్టత రానుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. స్థానిక ఎన్నికల ఫలితాలు తమ ప్రభుత్వ సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు అని ఆయన అభివర్ణించారు. "మేం చేస్తున్న సుపరిపాలనను మెచ్చి, మా పనితీరును గమనించే ప్రజలు ఈ తీర్పు ఇచ్చారు. 'గుడ్ పాలిటిక్స్, గుడ్ గవర్నెన్స్' అనేదే నా ప్రాధాన్యత. రాజకీయమా, ప్రజల సమస్యల పరిష్కారమా అంటే.. నేను ఎప్పుడూ సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం ఇస్తాను" అని చంద్రబాబు స్పష్టం చేశారు. అర్ణబ్ తుపాను సమయంలో మూడు రోజుల పాటు రాత్రింబవళ్లు సహాయక చర్యల్లోనే

మిగతా 2లో

'దమ్మీలు ఇస్తే భయపడేవాళ్లం కాదు'.. అమిత్ షాకు మంత్రి అడ్లూరి కౌంటర్!

- అమిత్ షా పర్యటనపై మంత్రి అడ్లూరి విమర్శలు
- తప్పులుంటే బయటపెట్టాలని కేంద్రానికి సవాల్
- దమ్మీలకు భయపడబోమని వ్యాఖ్య
- ఎస్ఐఆర్‌తో ఓట్ల తొలగింపునకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపణ
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్



2లో

అణు దాడి జరిగితే 24 గంటలు బయటకు రావొద్దు.. ప్రజలకు ఇరాన్ సంచలన సూచనలు!

- అణు దాడి నుంచి రక్షణకు ఇరాన్ 8 నిమిషాల వీడియో విడుదల
- కనీసం 24 గంటలు ఆశ్రయంలోనే ఉండాలని సూచన
- ఏసీలు, బయట గాలిని తెచ్చే వెంటిలేషన్ వ్యవస్థలు ఆపేయాలంటూ వీడియో
- కిటికీలకు దూరంగా బేస్‌మెంట్లలో ఆశ్రయం పొందాలని సూచన
- పికాక్స్ మౌంటెయిన్‌పై అమెరికా దాడి ఊహాగానాల వేళ మార్గదర్శకాల విడుదల



అమెరికా దాడి చేస్తుందనే ఆందోళనల నేపథ్యంలో ఇరాన్ ప్రభుత్వం ప్రజలకు అరుదైన అణు దాడి రక్షణ మార్గదర్శకాలను విడుదల చేసింది. ఎనిమిది నిమిషాల నిడివి ఉన్న వీడియోలో అణు విస్ఫోటనం జరిగితే ఎలా ప్రాణాలు కాపాడుకోవాలో వివరించింది. భవనాల బేస్‌మెంట్లు, కిటికీలు లేని లోపలి గదుల్లో ఆశ్రయం పొందాలని, తలుపులు, కిటికీలు మూసివేయాలని సూచించింది.
బయట గాలిని లోపలికి తీసుకొచ్చే ఏసీలు, వెంటిలేషన్ వ్యవస్థలను నిలిపివేయాలని తెలిపింది. దాడి తర్వాత కనీసం 24 గంటల పాటు ఆశ్రయంలోనే ఉండాలని, ప్యాక్ చేసిన ఆహారం, సీసాల్లోని నీటిని మాత్రమే వినియోగించాలని

మిగతా 2లో

ట్రంప్‌కు అగ్నిపరీక్ష.. అమెరికాలో మొదలైన మధ్యంతర ఎన్నికల పోలింగ్

- అమెరికాలో కీలకమైన మధ్యంతర ఎన్నికల పోలింగ్ ప్రారంభం
- ప్రతినిధుల సభలోని 435, సెనెట్‌లోని 35 స్థానాలకు ఓటింగ్
- అధ్యక్షుడు ట్రంప్ రెండేళ్ల పాలనకు ప్రజా తీర్పుగా భావిస్తున్న ఎన్నికలు
- గెలిస్తే ట్రంప్ నిర్ణయాలను అడ్డుకుంటామంటున్న డెమోక్రాట్లు
- భారత కాలమానం ప్రకారం బుధవారం ఉదయం నుంచి ఫలితాల వెల్లడి



2లో



2లో

2029 నాటికి రూ.3 లక్షల కోట్ల రక్షణ ఉత్పత్తులు - రూ.50వేల కోట్ల ఎగుమతులే లక్ష్యం

- 2029 నాటికి రక్షణ ఉత్పత్తుల విలువను రూ.3 లక్షల కోట్లకు, రక్షణ ఎగుమతులను రూ.50 వేల కోట్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.


దీపావళి వేళ టపాసుల విక్రయాలపై సుప్రీంకోర్టు సీరియస్

- చర్యలు తీసుకోవాలని కేంద్రానికి ఆదేశం

- ఆంక్షలు ఉల్లంఘించి అన్ని రకాల క్రాకర్లు అమ్ముతున్నారంటూ పత్రికా కథనంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది.
- ఆదేశాలు అమలయ్యేలా చూడాలని కేంద్రానికి సూచించింది.



2లో



ఇరు దేశాల మధ్య సంబంధాలు కాలపరీక్షకు తట్టుకుని నిలబడ్డాయ్ : భారత్‌తో స్నేహంపై రష్యా

- భారత్‌తో సంబంధాల గురించి ఇండియాలోని రష్యా రాయబార కార్యాలయ ప్రతినిధి కీలక వ్యాఖ్యలు చేశారు.
- ఇరు దేశాల సంబంధాలు కాలపరీక్షకు నిలబడ్డాయని తెలిపారు.

భారత్- రష్యా మధ్య ఉన్న సంబంధాలను బయటి శక్తులు మార్చలేవని రష్యా తెలిపింది. ప్రపంచ భౌగోళిక రాజకీయ పరిస్థితులు మారుతున్నప్పటికీ ఇరు దేశాల సంబంధాలు కాల పరీక్షకు తట్టుకుని నిలబడ్డాయని పేర్కొంది. భారత్-రష్యా సంబంధాలు కేవలం కొన్ని దశాబ్దాల దౌత్య ఒప్పందాలకే పరిమితం కాలేదని, శతాబ్దాల నాటి ప్రజల మధ్య సంబంధాల్లో ఇవి బలంగా నాటుకుపోయాయని అభిప్రాయపడింది. దిల్లీలోని ఇండియా హ్యాబిటాట్

మిగతా 2లో

ముందే వచ్చిన కాలుష్య సంక్షోభం.. ఢిల్లీకి పాక్ పొగ సెగ

- దీపావళికి ముందే ఢిల్లీలో తీవ్రమైన వాయు కాలుష్యం
- 300 దాటిన గాలి నాణ్యత సూచీ.. 'వెరీ పూర్' కేటగిరీకి చేరిక
- భారత్‌తో పాటు పాకిస్థాన్‌లోని వ్యవసాయ వ్యర్థాల దహనాలే ప్రధాన కారణం
- నాసా శాటిలైట్ డేటాతో బహిర్గతమైన వాస్తవాలు
- కాలుష్య నియంత్రణకు గ్రాప్-2 చర్యలు అమలు



2లో

వందలాది చిన్న సిటీలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చాలి

మనం వందలాది చిన్న పట్టణాలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చాల్సిన అవసరం ఉంది. ఈ దార్శనికతను మనస్సులో ఉంచుకునే ఈ ఏడాది అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌ను ఆమోదించాం. ఈ ఫండ్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.1 లక్ష కోట్ల నిధులను అందిస్తోంది. రానున్న సంవత్సరాల్లో దేశంలోని పట్టణాలకు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించడమే దీని లక్ష్యం. ఇందుకోసం స్థానిక సంస్థలు, ప్రైవేటు రంగానికి చెందిన సహచరులు ముందుకు రావాలని నేను కోరుతున్నాను. మనమందరం ఒక మిషన్ మోడ్‌లో కలిసి పనిచేయాలి.”

కొత్తగా ప్రారంభించిన మెట్రో ప్రాజెక్టుల వల్ల పుణెలోని కొత్త, పాత ప్రాంతాల మధ్య అనుసంధానం మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ అన్నారు. “పుణె మెట్రోలో మరొక లైన్ ఈ రోజు ప్రారంభం కావడం నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తోంది. పదేళ్ల క్రితం, పుణెలో ఈ ప్రాజెక్టు మొదటి దశకు శంకుస్థాపన చేసే అవకాశం నాకు లభించింది.

హింజావాడి, శివాజీనగర్ మధ్య మెట్రో సేవలు ప్రారంభం కావడంతో, పుణెలోని ఒక ప్రధాన ఐటీ హబ్‌కు ఇప్పుడు మెరుగైన రవాణా సౌకర్యం లభిస్తుంది. ఈ రోజు పనులు ప్రారంభమైన కొత్త లైన్, పుణె పాత, కొత్త ప్రాంతాల మధ్య అనుసంధానాన్ని మరింత పటిష్టం చేస్తుంది” అని మోదీ పేర్కొన్నారు.

కీలక రంగాలకు కేంద్రంగా పుణె

భారతదేశం అభివృద్ధిలో పుణె పాత్రను హైలెట్ చేస్తూ మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మహానగరం ఐటీ, ఆటోమోటివ్, ఫార్మాస్యూటికల్స్, స్టార్టప్‌లు, ఆవిష్కరణలు, ఉత్పాదక రంగాలకు కేంద్రంగా ఎదుగుతోందని అన్నారు. “ఈ రోజు పుణె నగరం వికసిత్ భారత్ శక్తిని చాటుతోంది. ఐటీ, ఆటోమోటివ్, ఫార్మాస్యూటికల్స్ నుంచి స్టార్టప్స్, ఆవిష్కరణలు, ఉత్పాదక రంగం వరకు అన్ని రంగాలకు కేంద్రంగా ఎదుగుతోంది. పుణె మన దేశ యువత కలలు, ఆకాంక్షల వేదిక. స్థానిక మెట్రో కనెక్టివిటీ బలోపేతం కావడం పుణె నగరాభివృద్ధికి సరికొత్త వేగాన్ని అందించనుంది” అని మోదీ అన్నారు.మెట్రో లైన్ కోసం ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య నమూనా (పీపీపీ)ను అనుసరించినట్లు ప్రధాని మోదీ చెప్పారు. “ఈ మెట్రో ప్రాజెక్టు ప్రభుత్వ-ప్రైవేటు రంగాల భాగస్వామ్యంతో నిర్మించారు. ఇది దేశ పురోగతిని మరింత వేగవంతం చేసే విజయవంతమైన నమూనా. మిత్రులారా, ఈ రోజు భారతదేశంలోని ప్రతి పౌరుడు, యువతీ యువకులు వికసిత్ భారత్ నిర్మాణానికి పూర్తి అంకిత భావంతో పనిచేస్తున్నారు” అని ప్రధాని మోదీ అన్నారు.

గడచిన 10-12 ఏళ్లలో భారతదేశ మెట్రో నెట్‌వర్క్ విస్తరణ గురించి మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. “2014లో 248 కి.మీ ఉన్న మెట్రో నెట్‌వర్క్ ప్రస్తుతం దాదాపు 1,200 కి.మీ మేర పెరిగింది. 2014లో మెట్రో సేవలు కేవలం 5 నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉండేవి. కానీ నేడు దేశవ్యాప్తంగా 26 నగరాల్లో మెట్రో నడుస్తోంది. ఇప్పుడు ప్రతిరోజూ కోటి మందికి పైగా ప్రజలు మెట్రోల్లో ప్రయాణిస్తున్నారు” అని మోదీ పేర్కొన్నారు.

మోదీ ప్రారంభించిన ఈ పుణె మెట్రో లైన్- ‘పింక్ లైన్ మాన్, డిస్ట్రిక్ట్ కోర్ట్ మెట్రో స్టేషన్లను కలుపుతుంది. ఈ కారిడార్ హింజేవాడి ఐటీ హబ్, శివాజీనగర్ మధ్య మెట్రో కనెక్టివిటీని అందిస్తుంది. దీని వల్ల రోజూ వేలాది మందికి ప్రయాణం మరింత సులువు అవుతుంది.

అణు దాడి జరిగితే 24 గంటలు బయటకు రావొద్దు.. ప్రజలకు ఇరాన్ సంచలన సూచనలు!

హెచ్చరించింది. ఈ మార్గదర్శకాలను ఇరాన్ అధికారిక వార్తా సంస్థ ఐఆర్ఎన్ఏ అక్టోబర్ 29న ప్రచురించింది.

ఒకవేళ అణు విస్ఫోటనం సమయంలో ఎవరైనా బయట ఉంటే.. పేలుడు వెలుగును నేరుగా చూడొద్దని, నేలపై పడుకుని తల, ముఖాన్ని కాపాడుకోవాలని సూచించింది. పేలుడు ప్రభావం తగ్గిన తర్వాత సమీపంలోని బలమైన భవనంలోకి వెళ్లాలని తెలిపింది. వాహనాల్లో ఆశ్రయం పొందడం సురక్షితం కాదని స్పష్టం చేసింది. రేడియోధార్మిక ధూళి శరీరంపై పడితే బయట దుస్తులను జాగ్రత్తగా తొలగించి, మూసిన సంచిలో ఉంచాలని, చర్మం, జుట్టును సబ్బు, గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలని సూచించింది.

రేడియేషన్ ప్రభావం తగ్గించేందుకు వాడే అయోడిన్ మాత్రలను వైద్యుల సలహా లేకుండా తీసుకోవద్దని హెచ్చరించింది. అధికారిక సమాచారం కోసం బ్యాటరీతో పనిచేసే రేడియోలను సిద్ధంగా ఉంచుకోవాలని కూడా పేర్కొంది.

ఇరాన్‌లోని ఇస్ఫహాన్ ప్రావిన్స్ అత్యవసర సేవల విభాగం రూపొందించిన ఈ వీడియో వెలువడటం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. నతాంజ్ అణు కేంద్రానికి సమీపంలోని పికాక్స్ మౌంటెయిన్‌పై అమెరికా దాడి చేసే అవకాశం ఉందన్న ఊహాగానాల మధ్య ఈ సూచనలు వచ్చాయి. అక్టోబర్ 16న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకునే అవకాశాన్ని ప్రస్తావించినప్పటికీ, అణ్వాయుధాలు ఉపయోగించబోమని స్పష్టం చేశారు.

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఈ దాడి కోసం అమెరికాపై ఒత్తిడి తెస్తున్నారంటూ జర్నలిస్ట్ టక్కర్ కార్ల్‌సన్ చేసిన ఆరోపణలు కూడా ఈ చర్చకు మరింత ప్రాధాన్యం తెచ్చాయి. అయితే ఈ మార్గదర్శకాలు ఇరాన్ నిర్వహిస్తున్న పౌర రక్షణ వారోత్సవాల్లో భాగంగా విడుదలయ్యాయని సమాచారం.

దీపావళి వేళ టపాసుల విక్రయాలపై సుప్రీంకోర్టు సీరియస్

దీపావళి సందర్భంగా బాణసంచా విక్రయాలు, వినియోగంపై విధించిన ఆంక్షలు అమలుకాకపోవడంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. నిబంధనలు విధించినప్పటికీ దిల్లీ మార్కెట్లలో అన్ని రకాల క్రాకర్లు విక్రయిస్తున్నట్లు వచ్చిన వార్తా కథనంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదేశాలను ఉల్లంఘించి బాణసంచా అమ్ముతున్న వారిపై దృష్టి సారించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

కోర్టు ఉత్తర్వులు క్షేత్రస్థాయిలో అమలయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది. జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ పీబీ వరాలేతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. దిల్లీ మార్కెట్లలో బాణసంచా విక్రయాలపై హిందుస్థాన్ టైమ్స్‌లో ప్రచురితమైన కథనాన్ని ధర్మాసనం ప్రస్తావించింది. ముందురోజు కోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధంగా దుకాణాల్లో అన్ని రకాల క్రాకర్లు అందుబాటులో ఉన్నాయని ఆ కథనం పేర్కొన్నట్లు తెలిపింది. లైసెన్స్ ఉన్నవి, లేనివి, క్యూఆర్ కోడ్ కలిగినవి, లేనివి అనే తేడా లేకుండా మార్కెట్లలో విక్రయాలు జరుగుతున్నట్లు వార్తలో పేర్కొన్నారని గుర్తుచేసింది. ఈ విషయాన్ని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటికి తెలియజేస్తూ, విక్రయాల వ్యవహారాన్ని పరిశీలించాలని సూచించింది.

రెండు రోజులే గ్రీన్ క్రాకర్స్‌కు అనుమతి

దీపావళి సందర్భంగా దిల్లీ పరిధిలో బాణసంచా వినియోగానికి సుప్రీంకోర్టు పరిమిత అనుమతులు ఇచ్చింది. నవంబర్ 7, 8 తేదీల్లో మాత్రమే గ్రీన్ క్రాకర్స్ కాల్చేందుకు అవకాశం కల్పించింది. ఉదయం 6 నుంచి 7 గంటల వరకు, రాత్రి 8 నుంచి 10 గంటల వరకు మాత్రమే బాణసంచా కాల్చాలని స్పష్టం చేసింది. ఈ సమయాలకు వెలుపల క్రాకర్లు పేల్చేందుకు అనుమతి లేదని పేర్కొంది. పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం, దీపావళి సంప్రదాయాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ధర్మాసనం గత అక్టోబర్ 29న ఇచ్చిన ఉత్తర్వుల్లో వివరించింది.

నవంబర్ 9 నుంచి సంపూర్ణ నిషేధం

దీపావళి సందర్భంగా ఇచ్చిన తాత్కాలిక వెసులుబాటు నవంబర్ 8తో ముగియనుంది. నవంబర్ 9 నుంచి దిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో బాణసంచాపై గతంలో విధించిన సంపూర్ణ నిషేధం తిరిగి అమల్లోకి వస్తుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు బాణసంచా నిషేధానికి సంబంధించిన కేసులో దాఖలైన పలు దరఖాస్తులపై ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో విధించిన ఆంక్షలు సక్రమంగా అమలు కాకపోవడంపై కూడా న్యాయస్థానం అసంతృప్తి వ్యక్తం చేసింది. కాలుష్య నియంత్రణకు అధికారులు తీసుకుంటున్న చర్యలు ఆశించిన స్థాయిలో లేవని అభిప్రాయపడింది.

కాలుష్యంపై కోర్టు కీలక వ్యాఖ్యలు

బాణసంచా కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందనేది స్పష్టమైన విషయమని సుప్రీంకోర్టు పేర్కొంది. ఒక వ్యక్తికి తనకు నచ్చిన ఆచారాన్ని పాటించే హక్కు ఉన్నప్పటికీ అది సంపూర్ణమైనది కాదని వివరించింది. మతపరమైన రంగు ఉన్న సంప్రదాయమైనా రాజ్యాంగ పరిమితులకు లోబడి ఉండాల్సిందేనని స్పష్టం చేసింది. బాణసంచా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం పర్యావరణ సమస్యకు ఆదర్శవంతమైన పరిష్కారంగా కనిపిస్తున్నప్పటికీ, అటువంటి నిర్ణయం తీసుకోవడానికి అవసరమైన సమగ్ర సమాచారం ప్రస్తుతం తమ వద్ద లేదని ధర్మాసనం తెలిపింది. సంపూర్ణ నిషేధం ఉత్తమ పరిష్కారమా? కాదా? అన్నది నిర్ణయించేందుకు తగిన సమాచారం, గణాంకాలు అవసరమని అభిప్రాయపడింది.

ఆసుపత్రుల పరిసరాల్లో క్రాకర్లు వద్దు

బాణసంచా వినియోగంపై సమయ పరిమితులతో పాటు ప్రత్యేక ప్రాంతాల్లోనూ నిషేధం విధించింది. ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆరోగ్య కేంద్రాలు, వృద్ధాశ్రమాల చుట్టూ 300 మీటర్ల పరిధిలో ఎలాంటి బాణసంచా కాల్చకూడదని ఆదేశించింది. అలాగే నోటిఫై చేసిన నిశ్శబ్ద ప్రాంతాల్లోనూ క్రాకర్ల వినియోగాన్ని నిషేధించింది. ఈ ప్రాంతాలను ‘నో క్రాకర్ జోన్లు’గా ప్రకటించాలని, క్షేత్రస్థాయిలో స్పష్టంగా గుర్తులు ఏర్పాటు చేయాలని సూచించింది. ప్రజలకు ఈ నిషేధిత ప్రాంతాల వివరాలు తెలిసేలా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించింది.

2029 నాటికి రూ.3 లక్షల కోట్ల రక్షణ ఉత్పత్తులు - రూ.50వేల కోట్ల ఎగుమతులే లక్ష్యం

వేగంగా మారుతున్న యుద్ధ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సైనిక సామర్థ్యాలను ఎప్పటికప్పుడు బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. దేశ రక్షణకు వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి, స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని నొక్కి చెప్పారు. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ఆయుధాలు, యుద్ధ పరికరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడే పరిస్థితిని తగ్గించి, దేశీయంగానే వాటిని తయారు చేసుకునే సామర్థ్యాన్ని పెంచుకోవాలనేదే ప్రభుత్వం ఉద్దేశమన్నారు. ఇందుకోసం దేశీయ రక్షణ పరిశ్రమను ప్రోత్సహిస్తోందని చెప్పారు. అలాగే, 2029 నాటికి రక్షణ ఉత్పత్తుల విలువను రూ.3 లక్షల కోట్లకు, రక్షణ ఎగుమతులను రూ.50 వేల కోట్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. మంగళవారం రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో జరిగిన రక్షణ శాఖ సంప్రదింపుల కమిటీ సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ ఈ మేరకు ప్రసంగించారు.

“2014-15లో దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.46,429 కోట్లుగా ఉండేది. అది కాస్త 2025-26 నాటికి రికార్డు స్థాయిలో రూ.1.78 లక్షల కోట్లకు పెరిగింది. అంటే పదేళ్లలోనే రక్షణ ఉత్పత్తుల రంగం గణనీయంగా అభివృద్ధి చెందింది. అలాగే రక్షణ ఎగుమతుల్లోనూ భారీ పెరుగుదల నమోదైంది. 2014లో రూ.2,000 కోట్ల కంటే తక్కువగా ఉన్న రక్షణ ఎగుమతులు ప్రస్తుతం సుమారు రూ.40 వేల కోట్లకు పెరిగాయి. ఈ వృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలని కేంద్రం భావిస్తోంది.”

రికార్డు స్థాయిలో రక్షణ బడ్జెట్ పెంపు

సాంకేతికతతో నడిచే ఆధునిక యుద్ధ అవసరాలకు అనుగుణంగా సైన్యాన్ని సిద్ధం చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను రాజ్‌నాథ్ సింగ్ ప్రముఖంగా ప్రస్తావించారు. ముఖ్యంగా ‘బడ్జెట్, మూలధన సేకరణ’, ‘సాంకేతికత, మానవ వనరులు’ వంటి కీలక రంగాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని చెప్పారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రక్షణ బడ్జెట్‌ను రికార్డు స్థాయిలో రూ.7.85 లక్షల కోట్లకు పెంచినట్లు, అందులో రూ.2.19 లక్షల కోట్లు మూలధన కేటాయింపులు ఉన్నాయని చెప్పారు.

అసాని, ఖైరవ్, శక్తిబాన్ గురించి ప్రస్తావన

కేవలం ఆధునిక ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం ఉంటేనే సైన్యం బలంగా మారదని, అందుకు తగ్గట్టుగా సిబ్బంది సామర్థ్యం, శిక్షణ, సంసిద్ధత ముఖ్యమని నొక్కి చెప్పారు.

ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని యుద్ధ పరిస్థితులకు అనుగుణంగా సైనిక దళాలు తమ వ్యవస్థల్లో నిరంతర మార్పులు చేసుకుంటున్నాయని చెప్పారు. భారత సైన్యాన్ని ఆధునీకరించే ప్రక్రియలో భాగంగా కొత్తగా ఏర్పాటు చేసిన అసాని, ఖైరవ్, శక్తిబాన్ ప్లాటూన్లు గురించి ఆయన మాట్లాడారు.

భారత సైన్యంలో ప్రవేశపెట్టిన ఈ కొత్త మిలిటరీ విభాగాలు యుద్ధభూమిలో మారుతున్న పరిస్థితులను ఎదుర్కోవడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తున్నాయని ప్రశంసించారు. అయితే, భద్రతా సవాళ్లు, ఒకేసారి పలు రంగాల్లో ఎదురయ్యే ముప్పులను ఎదుర్కొనే సైన్యాన్ని ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఇందుకోసం ఆధునికీకరణను ఒకేసారి కాకుండా దశలవారీగా అమలు చేయాలని నిర్ణయించారు. వీటితో పాటు కొత్త తరం ఆయుధ వ్యవస్థలను సైన్యంలోకి తీసుకురావడం, మూడు దళాల మధ్య సమన్వయాన్ని పెంచడం, ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడం అవసరమని రాజ్‌నాథ్ సమావేశంలో చర్చించారు.

ఇరు దేశాల మధ్య సంబంధాలు కాలపరీక్షకు తట్టుకుని నిలబడ్డాయ్ : భారత్‌తో స్నేహంపై రష్యా

సెంటర్‌లో జరిగిన రష్యన్ సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న ఇండియాలోని రష్యా రాయబార కార్యాలయ ప్రతినిధి పెట్రో సిజోవ్ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

గాంధీ, టాల్‌స్టాయ్ లేఖల గురించి ప్రస్తావన

భారత్- రష్యాల సుదీర్ఘ చారిత్రక సంబంధానికి నిదర్శనంగా మహాత్మా గాంధీ, ప్రముఖ రష్యన్ రచయిత లియో టాల్‌స్టాయ్ మధ్య జరిగిన లేఖల మార్పిడిని ప్రస్తావించారు, ఇండియాలోని రష్యా రాయబార కార్యాలయ ప్రతినిధి పెట్రో సిజోవ్. భారత జాతిపిత మహాత్మా గాంధీ టాల్‌స్టాయ్‌ను తన గురువుగా భావించేవారని అన్నారు. వీరిద్దరూ ఎప్పుడూ ప్రత్యక్షంగా కలుసుకోకపోయినా లేఖల ద్వారా ఎంతో అనుబంధాన్ని పంచుకున్నారని స్పష్టం చేశారు.

ఇది ఇరు దేశాల మధ్య ఉన్న ప్రజల సంబంధాలకు ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. రష్యాలో ఇండియన్ సినిమాలకు, భారత్‌లో రష్యన్ బ్యాలెట్ నృత్యానికి ఉన్న ఆదరణ ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో సాంస్కృతిక మార్పిడి ఎంత విడదీయరాని భాగమో తెలియజేస్తుందని అభిప్రాయపడ్డారు.

రష్యా- భారత్‌ల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 80 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఇండియాలో పలు సంగీత, కళాత్మక, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని తమ దేశం యోచిస్తోందని వెల్లడించారు.

‘మా సంస్కృతిని భారతీయ యువతకు పరిచయం చేస్తున్నాం’

ఇదిలా ఉండగా, భారత్‌లో రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ సతీమణి డయానా అలిపోవా సైతం ఇరు దేశాల సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారిక ప్రభుత్వ సంబంధాల కంటే సాంస్కృతిక దౌత్యం ప్రజలకు మరింత చేరువవుతుందని అభిప్రాయపడ్డారు. ఇది ఒకరితో ఒకరు నేరుగా కనెక్ట్ అయ్యే బంధాన్ని ఏర్పరుస్తుందని పేర్కొన్నారు. లైవ్ పెర్ఫార్మెన్స్‌ల ద్వారా భారతీయ యువతకు తమ సంస్కృతిని పరిచయం చేయడానికి రష్యా ప్రయత్నాలు చేస్తోందన్నారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాల్లో భారతీయ యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి దిల్లీలోని పాఠశాలలతో కలిసి పనిచేస్తోందని చెప్పారు.

అమెరికా సాయాన్ని కోరిన జెలెన్‌స్కీ

ఉక్రెయిన్‌లోని కీలక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని రష్యా సోమవారం రాత్రి జరిపిన భారీ దాడుల్లో 29 మంది మరణించగా, పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ క్రమంలో మాస్కో చర్యలను గమనించి, కీవ్ వైమానిక రక్షణకు మరింత మద్దతు పెంచాలని అమెరికాకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ విజ్ఞప్తి చేశారు. గగనతలాన్ని రక్షించుకోవడానికి ఉక్రెయిన్‌కు నిరంతర సహాయం అవసరమని అన్నారు. నిజాయతీ, విశ్వసనీయమైన ప్రక్రియ ద్వారా శాంతిని నెలకొల్పేందుకు కృషి చేయాలని అగ్రరాజ్యానికి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో జెలెన్‌స్కీ పోస్ట్ పెట్టారు.

“సోమవారం రాత్రి ఉక్రెయిన్‌పై రష్యా 89 డ్రోన్లు, 17 బాలిస్టిక్ క్షిపణులు, 59 క్రూయిజ్ క్షిపణులను ప్రయోగించింది. ప్రధానంగా పలు ప్రాంతాల్లోని విద్యుత్ కేంద్రాలు, సబ్‌స్టేషన్లతో సహా ఇంధన మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంది.

దీంతో ఉక్రెయిన్‌లోని పలు నగరాలు, కమ్యూనిటీల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. రష్యా దళాలు ఖార్కివ్‌లోని ఒక ఆస్పత్రిపై కూడా దాడి చేశాయి. ఈ దాడిలో 73 మంది గాయపడ్డారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. రష్యా ఎప్పటిలాగే దుర్మార్గంగా దాడులు చేసింది. మృతులకు సంతాపం తెలియజేస్తున్నా. రష్యా నుంచి ఉక్రెయిన్‌కు క్షిపణి, డ్రోన్ దాడుల ముప్పు ఇంకా ఉంది. అమెరికా మధ్యంతర ఎన్నికల రోజున ఈ దాడులు జరగడం చాలా ముఖ్యమైన విష

భారీ వర్షాలతో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉంది: ఏపీఎస్డీఎంఏ అలర్ట్

విజయవాడకు 90 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. దీని ప్రభావంతో పోలవరం, కాకినాడ, ఎన్టీఆర్, కృష్ణా, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే, మన్యం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరుతో పాటు నెల్లూరు, కడప, నంద్యాల జిల్లాల్లోనూ అక్కడక్కడా మోస్తరు వర్షాలు పడతాయని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్‌డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్ కీలక సూచనలు జారీ చేశారు. “భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లే ప్రమాదం ఉంది. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని దాటే ప్రయత్నం చేయవద్దు.

ఆకస్మిక వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి” అని ఆయన స్పష్టం చేశారు. అయితే, ‘మురసు’ తుపాను క్రమంగా బలహీనపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు. ఈ రోజు రాత్రి నుంచి ఈదురుగాలుల తీవ్రత కూడా తగ్గుముఖం పడుతుందని అంచనా వేశారు. అయినప్పటికీ, అధికార యంత్రాంగం నుంచి హెచ్చరికలు తొలగించే వరకు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

స్థానిక ఎన్నికల ఫలితాలు వస్తున్నాయి.. ఇది సుపరిపాలనకు దక్కిన విజయం

నిమగ్నమైన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ.. “అనునిత్యం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికే పనిచేస్తున్నాం. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఇప్పటికే వెలిగొండ ద్వారా నీటిని అందించాం. అమరావతి పనులు పరుగులు పెట్టిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో ధ్వంసమైన రోడ్లను ఇప్పుడు నిర్మిస్తున్నాం” అని తెలిపారు. అయితే, అన్ని సమస్యలు పరిష్కరించామని చెప్పడం లేదని, వారసత్వంగా వచ్చిన కొన్ని సమస్యలు ఇంకా ఉన్నాయని ఆయన అంగీకరించారు. ప్రజలకు సేవలందించే విషయంలో ఏమైనా పొరపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుంటామని హామీ ఇచ్చారు.

కొందరు విమర్శలు చేస్తున్నా వాటిని పట్టించుకోకుండా ప్రజాసేవకే అంకితమయ్యామని చంద్రబాబు అన్నారు. “లబ్ధి పొందుతూ కూడా ఎగతాళి చేసేవారు ఉంటారు. కులాలు, మతాలు, మాకు ఓటు వేయని వారు అనే భేదాలు మేం చూడటం లేదు. అందరి కోసం పనిచేస్తున్నాం. ప్రజలు మెచ్చే పాలన అందించి, వారి ఇబ్బందులను దూరం చేయడమే మా లక్ష్యం” అని వివరించారు. ప్రజలు ఇదే విధంగా కూటమిని ఆశీర్వదించి, ప్రభుత్వానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

‘దమ్కీలు ఇస్తే భయపడేవాళ్లం కాదు’.. అమిత్ షాకు మంత్రి అడ్లూరి కౌంటర్!

కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తప్పులు చేస్తే కేంద్ర హోంశాఖ చేతిలో ఉన్న అధికారాలతో వాటిని బయటపెట్టాలని సవాల్ విసిరారు. జనాలను పోగేసి దమ్కీలు ఇస్తే భయపడేవాళ్లు ఇక్కడ ఎవరూ లేరని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ పేరు చెబితే బీజేపీ ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. బడుగు, బలహీన వర్గాలు కాంగ్రెస్‌కు అండగా ఉన్నందునే వారి ఓట్లను తొలగించేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను బీజేపీ ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి నిజాయతీ ఉంటే ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని అడ్లూరి డిమాండ్ చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని వివిధ పార్టీలు కోరుతున్నా కేంద్రం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న ఉద్దేశమేంటని నిలదీశారు. రాజ్యాంగం ద్వారా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రజలకు కల్పించిన ఓటు హక్కును హరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా వెనుక అదానీ, అంబానీ ఉన్నారని మంత్రి ఆరోపించారు. దేశ సంపదను ఆ ఇద్దరు పారిశ్రామికవేత్తల చేతుల్లో పెడుతున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు, ఎన్నికల ప్రక్రియపై బీజేపీని లక్ష్యంగా చేసుకుని అడ్లూరి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ట్రంప్‌కు అగ్నిపరీక్ష.. అమెరికాలో మొదలైన మధ్యంతర ఎన్నికల పోలింగ్

అమెరికా రాజకీయ భవిష్యత్తును నిర్దేశించనున్న కీలకమైన మధ్యంతర ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (రిపబ్లికన్ పార్టీ) రెండేళ్ల పాలనకు ప్రజా తీర్పుగా భావిస్తున్న ఈ ఎన్నికల ప్రక్రియ మంగళవారం ఉదయం (అమెరికా కాలమానం ప్రకారం) మొదలైంది. న్యూయార్క్, న్యూజెర్సీ, వర్జీనియా, కనెక్టికట్ సహా పలు తూర్పు తీర రాష్ట్రాల్లో స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 6 గంటలకు పోలింగ్ మొదలవగా, ఓటు వేసేందుకు ప్రజలు ఉదయాన్నే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు.

ఈ ఎన్నికల్లో ప్రతినిధుల సభలోని మొత్తం 435 స్థానాలతో పాటు, సెనెట్‌లోని 100 స్థానాలకు గాను 35 సీట్లకు పోలింగ్ జరుగుతోంది. వీటితో పాటు 36 రాష్ట్రాల గవర్నర్ పదవులకు కూడా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా సుమారు 21 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రికార్డు స్థాయిలో ఇప్పటికే 5.9 కోట్ల మంది ముందస్తు ఓటింగ్ లేదా మెయిల్-ఇన్ బ్యాలెట్ల ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ఈ ఎన్నికలపై ప్రజల్లో ఉన్న ఆసక్తిని తెలియజేస్తోంది.అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తయిన నేపథ్యంలో, ఆయన పాలనకు ఈ ఎన్నికలను ఒక రెఫరెండంగా పరిగణిస్తున్నారు. ద్రవ్యోల్బణం, పెరుగుతున్న జీవన వ్యయం, సరిహద్దు భద్రత, అక్రమ వలసలు, వాణిజ్య సుంకాల వంటి అంశాలు ఓటర్లను ప్రధానంగా ప్రభావితం చేస్తున్నాయి. అత్యధిక సర్వేల ప్రకారం ఈ ఎన్నికల్లో డెమోక్రాట్లకే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంచనాలు వెలువడుతున్నాయి.

ప్రస్తుతం కాంగ్రెస్‌లోని రెండు సభల్లో (ప్రతినిధుల సభ, సెనెట్) రిపబ్లికన్లకు స్వల్ప మెజార్టీ ఉంది. ఈ ఎన్నికల్లో డెమోక్రాట్లు కనీసం ఒక్క సభలోనైనా ఆధిపత్యం సాధిస్తే, అధ్యక్షుడు ట్రంప్ విధానపరమైన ని

తెల్లాపూర్‌లో అక్రమ నీటి వ్యాపారంపై

హైడ్రా, రెవెన్యూ అధికారుల దాడులు





వరుసగా రెండో రోజూ కొనసాగిన చర్యలు.. అక్రమ నీటి నిల్వ కేంద్రాల ధ్వంసం

అధికారుల చర్యలపై హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

సమస్త ప్రక్షాళనంరామచంద్రాపురం/తెల్లాపూర్, నవంబర్ 3:తెల్లాపూర్ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న నీటి వ్యాపారంపై హైడ్రా, రామచంద్రాపురం మండల రెవెన్యూ అధికారులు కొరడా ఝుళిపించారు. అక్రమ నీటి వ్యాపారానికి అడ్డుకట్ట వేసే లక్ష్యంతో వరుసగా రెండో రోజు కూడా అధికారులు తనిఖీలు నిర్వహించి, అక్రమంగా ఏర్పాటు చేసిన నీటి నిల్వ కేంద్రాలను గుర్తించి ధ్వంసం చేశారు.గ్రామంలో కొంతకాలంగా అక్రమంగా నీటి నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేసి నీటి వ్యాపారం నిర్వహిస్తున్నారంటూ గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల విజ్ఞప్తిపై స్పందించిన హైడ్రా, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా చర్యలు చేపట్టి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలకు ఉపక్రమించారు.ప్రజల సమస్యలను గుర్తించి, అక్రమ నీటి వ్యాపారాన్ని అరికట్టేందుకు అధికారులు చేపట్టిన చర్యలపై తెల్లాపూర్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హైడ్రా, రెవెన్యూ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలో మళ్లీ ఇలాంటి అక్రమ నీటి వ్యాపార కార్యకలాపాలు కొనసాగకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని గ్రామస్తులు కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అక్రమ నీటి వ్యాపారానికి శాశ్వతంగా అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి చేశారు.

భూ భారతి-భూ రీ సర్వేకు రైతులు సహకరించాలి

-రాయికోడ్ తహశీల్దార్ ఆశాజ్యోతి



సమస్త ప్రక్షాళనంరాయికోడ్:భూ కమతాల సమస్యల శాశ్వత పరిష్కారానికే భూ భారతి-భూ రీ సర్వే కార్యక్రమంను ప్రభుత్వం చేపట్టిందని రాయికోడ్ తహశీల్దార్ ఆశాజ్యోతి అన్నారు.గ్రామాల్లో నెలకొన్న భూ తగాదాలను శాశ్వతంగా రూపుమాపడానికి ప్రభుత్వం ఈ భూ భారతి-భూ రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని,రైతులు సహకారాన్ని అందించాలన్నారు.మంగళవారం మండలంలోని అల్లాపూర్ గ్రామంలో భూ భారతి-భూ రీ సర్వేను ప్రారంభించారు. ఈసందర్భంగా తహశీల్దార్ ఆశాజ్యోతి,మాట్లాడుతూ ఈ భూ భారతి-భూ రీ సర్వే ముఖ్య ఉద్దేశ్యం రికార్డులను ఆధునికీకరించడం,ఖచ్చితత్వం పెంచడం,సరిహద్దు వివాదాలను పరిష్కరించడం,యజమాని హక్కులను స్పష్టం చేయడం,భూమి కొలతలను సరిచేసి,ఆధునిక సాంకేతిక పరికరంతో డిజిటల్ రికార్డులను రూపొందించబడుతుందన్నారు.భూ రీ సర్వేతో సరిహద్దు వివాదాల పరిష్కారం,ఖచ్చితమైన కొలతలు,డిజిటల్ రికార్డుల నిర్వహణ,హక్కుల స్పష్టత,భూ ఆక్రమణలను నివారించవచ్చని,అర్హుల అందరికీ ప్రభుత్వం అందించే పథకాలు అందేలా,స్పష్టమైన సబ్-డివిజన్ మరియు సరిహద్దులు,డిజిటల్ సర్వేతో కొత్త రికార్డులను రూపొందించడం జరుగుతుందన్నారు.భూ రీ సర్వేతో భూ తగాదాలు తగ్గుతాయని,సర్వే జరిగే సమయంలో పంతాలు,పట్టింపులకు పోకుండా ప్రజా ప్రతినిధులు,రైతులు,ప్రజలు,నాయకులు సర్వే సిబ్బందితో సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ చరణ్,జీపిఓ దశరథ్,సర్వేయర్,రైతులు సంగయ్య స్వామి,రాజు,సుభాష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

భూ సుపోషణతోనే భూసంరక్షణ సాధ్యం

మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి



సమస్త ప్రక్షాళనం కొల్చారం: భూ సుపోషణ మరియు భూసంరక్షణలో భాగంగా కొల్చారం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఈరోజు కేతి బచావ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా రైతులు ఆరుతడి పంటలైన జొన్న, మొక్కజొన్న, కుసుమ, పొద్దుతిరుగుడు వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి భూసారాన్ని కాపాడుకోవాలని తెలిపారు.

సమగ్ర పోషక యాజమాన్య పద్ధతుల్లో భాగంగా పచ్చిరొట్ట ఎరువుల పంటలు, జీవ ఎరువులు, సూక్ష్మ పోషకాలను వినియోగించి నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలని రైతులకు వివరించారు.అలాగే మట్టి నమూనాల సేకరణ, పరీక్షల విధానం, వాటి ప్రయోజనాలను వివరించారు. భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా పంటలకు అవసరమైన పోషకాలను అందించి సమతుల్య ఎరువుల యాజమాన్య పద్ధతులను పాటించాలని రైతు సోదరులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి గౌతమి, గ్రామ సర్పంచ్ లతశ్రీ శేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ హైమావతి

-విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలి



సమస్త ప్రక్షాళనం బెజ్జంకి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో అన్నం ,మిల్ మేకర్, సాంబార్ పరిశీలించి కూరల నాణ్యత ఏ విధంగా ఉందో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల వాతావరణం బాగుంది విద్యార్థులకు చదువు భోజనం విషయంలో ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ,ప్రిన్సిపాల్ కు, ఉపాధ్యాయ బృందానికి ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్రీకాంత్ ,సర్పంచ్ బొల్లం పెద్దన్న, ఉప సర్పంచ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పిహెచ్ఎస్ రాయికోడ్‌లో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం



సమస్త ప్రక్షాళనంరాయికోడ్:మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మంగళవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు.సమావేశంలో విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదల,బోధనా పద్ధతులు,ఎఫ్ఎల్ఎన్ అమలు,విద్యార్థుల అభ్యసన స్థాయిలు తదితర అంశాలపై చర్చించారు.ఈ సమావేశంలో మండల విద్యాధికారి నర్సిములు,రాయికోడ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నగేష్,పాంపాడ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సంగీత,రాయికోడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస్,ఆర్పీలు తులసి,మల్లేశం,వీరమని,రాజు పాల్గొన్నారు.ఉపాధ్యాయులు తమ పాఠశాలలకు సంబంధించిన అంశాలను సమావేశంలో చర్చించి,విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు పొందారు

దాచారం, గూడెం గ్రామాల్లో విద్యార్థిని ,విద్యార్థులకు టైం, బెల్టు, షూలు పంపిణీ

-ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య సర్పంచ్ మానస, గూడెం సర్పంచ్ శ్రీకాంత్



సమస్త ప్రక్షాళనం బెజ్జంకి: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం సకల సదుపాయాలను కల్పిస్తుందని దాచారం సర్పంచ్ బైర మానస గూడెం సర్పంచ్ శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం గూడెం, దాచారం గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని ,విద్యార్థులకు టైరు, బెల్టు, షూలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు విద్య, నాణ్యమైన భోజనం ఉచితంగా యూనిఫాం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాల నర్సు, యాలాల పర్శరాములు, హెచ్ఎం సరేందర్, రవీందర్, రేవతి, శ్రీనివాస్, వాటి సభ్యులు రాజు అశోక్, వనిత ,మహేష్ బొడిగె శ్రీనివాస్ ,అశోక్, శ్యామ్, రమేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



సమస్త ప్రక్షాళనం మెట్రో న్యూస్ నవంబర్ 3 : మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మోడల్ స్కూల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం శంకరపట్నం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ సురేఖ, ఎంపీడీవో అనిత, మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ లకు వినతిపత్రాలు అందజేశారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను కోరారు.మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు కేవలం వ్యక్తిగత సమస్యలు మాత్రమే కావని, రాష్ట్ర విద్యావ్యవస్థ అభివృద్ధికి సంబంధించిన కీలకమైన అంశాలని వారు పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు న్యాయమైన సర్వీస్ సౌకర్యాలు, ఉద్యోగ భద్రత కల్పించడం ద్వారా విద్యా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.ప్రభుత్వం, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డా. మహేందర్ కట్కూరి, సతీష్ కుమార్, శివశంకర్, రమణారెడ్డి, నాగమణి, ఎస్. రజిత, స్వప్న, అనిత, జ్యోతి, రాధా, కంప్యూటర్ ఆపరేటర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల గ్రంథాలయం కు పుస్తకాల వితరణ



జగిత్యాల జిల్లా/మెట్ పల్లి, నవంబర్ 03 సమస్త ప్రక్షాళనం: పాఠశాల గ్రంథాలయమునకు పూర్వ విద్యార్థులు పుస్తకాల వితరణ చేశారు. మంగళవారం మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని గురుకుల పాఠశాలకు 1987 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థి శ్రీనివాస స్వామి గురుకుల పాఠశాల గ్రంథాలయమునకు దాదాపు 20000/- ఇరవై వేల రూపాయల పుస్తకాలను ప్రిన్సిపాల్ మాధవీలత కు పూర్వ విద్యార్థులు అల్లూరి మహేందర్ రెడ్డి, సుంకేట గంగాధర్ ల ద్వారా అందించారు. ఈ సందర్భంగా పాఠశాల వసతులను వారు పరిశీలించారు.

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సదాశివపేట ఏవో



సమస్త ప్రక్షాళనం -సదాశివపేట ఎరువుల వ్యాపారం నిరాటంకంగా సాగేందుకు రూ. 20,000 లంచం తీసుకుంటూ సదాశివపేట మండల వ్యవసాయ అధికారి (ఏవో) జి. రమేష్ మంగళవారం ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.

ఫిర్యాదుదారుడి అల్లుడు నిర్వహిస్తున్న ఫెర్టిలైజర్ షాపును ఇబ్బంది పెట్టకుండా చూసేందుకు ఏవో రమేష్ మొత్తం రూ. 30,000 డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా అక్టోబర్ 19న ముందస్తుగా రూ. 10,000 స్వీకరించారు. మిగతా రూ. 20,000 లంచం సొమ్మును తన కార్యాలయంలో తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు చేసి, నగదును స్వాధీనం చేసుకున్నారు.

ప్రభుత్వ విధులను దుర్వినియోగం చేస్తూ అక్రమంగా లంచం డిమాండ్ చేసిన ఏవో రమేష్‌ను అరెస్ట్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. నిందితుడిని హైదరాబాద్‌లోని రెండవ అదనపు ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

పట్టభద్రులకు ఊరట: తెలంగాణలో ఎమ్మెల్సీ ఓటు నమోదు గడువు పొడిగింపు

తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు గడువును ఎన్నికల సంఘం పొడిగించింది. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల అర్హులైన పట్టభద్రులు నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ వరకు తమ ఓటును నమోదు చేసుకునే అవకాశం లభించింది.ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ, మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గాలకు ఈ గడువు పొడిగింపు వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా సర్వర్ సమస్యల కారణంగా ఆన్‌లైన్ పోర్టల్ మొరాయించడంతో, పలు రాజకీయ పార్టీలు, పట్టభద్రుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. వాస్తవానికి దరఖాస్తులకు నవంబర్ 6 ఆఖరి తేదీ అయినప్పటికీ, తాజా పరిస్థితుల దృష్ట్యా ఆ గడువును పొడిగించారు.అయితే, ఓటర్ల జాబితా సవరణ షెడ్యూల్‌లో ఎలాంటి మార్పు లేదని అధికారులు స్పష్టం చేశారు.

కంది కేంద్ర కారాగారాన్ని సందర్శించిన న్యాయమూర్తి సౌజన్య



సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి. సౌజన్య మంగళవారం కంది కేంద్ర కారాగారాన్ని సందర్శించి, జైలులోని ఖైదీలకు అందుతున్న సౌకర్యాలు, న్యాయ సహాయం, వారి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా జైలులోని వివిధ విభాగాలను సందర్శించి ఖైదీలతో నేరుగా మాట్లాడారు. ఖైదీలకు అందుతున్న ఆహారం, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్యం, తాగునీరు తదితర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని, తమకు సంబంధించిన న్యాయపరమైన సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని తెలిపారు. ఖైదీలు తమ సమస్యలను స్వేచ్ఛగా తెలియజేయాలని, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని కార్యదర్శి తెలిపారు. ఖైదీలలో చట్టంపై అవగాహన పెంపొందించడంతో పాటు, విడుదల అనంతరం సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించేందుకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధికారులను తప్పుదారి పట్టించి.. అక్రమ నిర్మాణం



-కలెక్టర్ కు వరుస పెట్టి ఫిర్యాదులు చేసిన బాధితులు

-ఎట్టకేలకు అక్రమ నిర్మాణానికి కట్టడి వేసిన అధికారులు

సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి సంగారెడ్డి మండలం కులబ్ గుర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 288 లో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టిన విషయంపై బాధితుడైన ముస్తఫా గత పది నెలలుగా ప్రజావాణి ద్వారా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు ఫిర్యాదు చేస్తూ వస్తున్నాడు. అయినప్పటికీ జిల్లా, స్థానిక అధికార యంత్రాంగాన్ని మేనేజ్ చేస్తూ అక్రమ నిర్మాణాలకు పాల్పడుతూ ముందుకు వెళ్తున్న అక్రమార్కులకు ఎట్టకేలకు అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు చేస్తున్న మహమ్మద్ షాయబ్ అహ్మద్ కు గ్రామ పంచాయతీ కార్యదర్శి శారద, ఎంపీఓ శ్రీకాంత్ అక్రమ నిర్మాణాలు ఆపాలంటూ నోటీసులు ఇచ్చారు. నిర్మాణ స్థలంలో నోటీసు బోర్డు సైతం ఏర్పాటు చేశారు.

డంప్ యార్డ్ నిర్వహణ లోపాలపై అధికారులను నిలదీసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

--అధికారులు, ఎంకేపల్లి గ్రామస్థుల తో కలిసి డంప్ యార్డ్ ను సందర్శించిన చింతా ప్రభాకర్.



సమస్త ప్రక్షాళనం- సదాశివపేటసదాశివపేట గ్రామస్థుల గోసను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీపావళి పండగ లోపు గ్రామస్తుల సమస్యలకు పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు మున్సిపల్ అధికారుల నిర్వహణ లోపం వల్ల చెత్త రోడ్లపై పేరుకోవటం కుక్కల స్వైర విహారం పెరగటం గ్రామానికి వెళ్లే ప్రధాన మార్గం గుండా పందులు పశువుల స్వైర విహారం. కుక్కల స్వైరవిహారం తో విద్యార్థులు, మహిళలు, పాదచారులు అందరూ భయాందోళన చెందుతున్నారు.

చెత్త రోడ్ల పైకి రాకుండా డంపు యార్డ్ లో మాత్రమే వేయాలని అధికారులను ఆదేశించారు.

వర్షపు నీరు కలుషితమై దగ్గరిలోని రెండు చెరువులలో విధ్వంసం జరుగుతోంది. మత్స్యకారులకు తీవ్రంగా నష్టం జరుగుతుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ దృష్టికి తీసుకువచ్చారు. . ఈ రెండు చెరువులు కూడా గంగకత్వ కాలువకు టెయిల్ ఎండ్ పాండ్స్. కలుషిత జలాలు చెరువుల్లో కలవకుండా పనులు చేపట్టాలని సూచించారు.

ఇదే కాకుండా భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయి. ఈ సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆదేశించారు.

తరచూ యాక్సిడెంట్స్ జరుగుతుండటం తో , ఎంకేపల్లి చౌరస్తా లో లైట్స్ ఏర్పాటు చేయాలని మునిసిపల్ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇంకేపల్లి గ్రామ యువత, మాజీ సర్పంచ్ లు రాములు, శేఖర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి కోడూరి రమేష్ , మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి , ఆత్మకూరు అమరేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మండల నాయకులు పాల్గొన్నారు .

కాంగ్రెస్ ప్రభుత్వ విఫల పాలనపై గ్రామగ్రామాన పాదయాత్ర చేపడతాం

--రైతులకు సాగునీరు అందించలేని దద్దమ్మ ప్రభుత్వం.. కాంగ్రెస్ నాయకులు ప్రజా సమస్యలను గాలికొదిలేశారు

--కార్యకర్తకు ఆపద వస్తే ఒక్క మిస్ కాల్ చేయండి.. మీ ముందుంటా -- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సమస్త ప్రక్షాళనం- సదాశివపేటసంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.అంతకుముందు పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తాము ఎదుర్కొంటున్న సమస్యలు, అక్రమ అరెస్టులు, వేధింపులు, అవమానాల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కార్యకర్తల సమస్యలను సావధానంగా విన్న చింతా ప్రభాకర్ వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ విఫల పాలన, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు త్వరలోనే గ్రామగ్రామాన పాదయాత్ర చేపడతామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీలోని నాయకులే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ అంతర్గత కుమ్ములాటలతో కాలం గడుపుతున్నారని, అలాంటి నాయకులు ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. రైతులకు సాగునీరు అందించలేని అసమర్థ ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిపోయిందని మండిపడ్డారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు మాత్రం తాము అధికారంలోకి వస్తే 48 గంటల కరెంట్ ఇస్తామని చెప్పారు.. రైతులకు అవసరమైన విద్యుత్, సాగునీరు అందించలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు.బీఆర్ఎస్ కార్యకర్తలకు భరోసా ఇస్తూ.. పార్టీ కార్యకర్తకు ఏ చిన్న ఆపద వచ్చినా, సమస్య ఎదురైనా ఒక్క మిస్ కాల్ చేయండి.. మీ ముందుకు వచ్చి అండగా నిలబడతానని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ కక్షలకు తావివ్వకుండా ప్రతిపక్ష నాయకులను, కార్యకర్తలను ఎవరినీ ఇబ్బందులకు గురిచేయలేదన్నారు. కానీ నేడు కాంగ్రెస్ పాలనలో బీఆర్ఎస్ కార్యకర్తలను వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పుడు వారు అనుసరిస్తున్న విధానాలే భవిష్యత్తులో వారికి ఎదురవుతాయని హెచ్చరించారు. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని, ప్రతి ఒక్కరికీ తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.అదే సమయంలో పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యవహరించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉంటూ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ స్పష్టం చేశారు.

కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఇట్టి కార్యక్రమములొ సి డి సి మాజీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు గడిల సుధీర్ రెడ్డి కోడూరి రమేష్ కుందనరాజు పట్టణ పార్టీ అధ్యక్షులు చిల మల్లన్న సీనియర్ నాయకులు చింత సాయినాథ్ ఆత్మకూరు నగేష్ స్థానిక సర్పంచ్ తొంట కిష్టయ్య స్థానిక మాజీ సర్పంచ్లు లక్ష్మారెడ్డి గడ్డమీద సత్యనారాయణ మాజీ ఎంపీటీసీలు సత్యనారాయణ యాదవ్ అమరేందర్ రెడ్డి సుధాకర్ మాధవరెడ్డి శివకుమార్ అల్లం లలిత అహ్మద్ అశోక్ పండరి సర్పంచులు రవికుమార్ కృష్ణారెడ్డి సంతోష్ గౌడ్ ప్రమోద్ నవీన్కుమార్ నాగరాజు గుడ్ల లక్ష్మణ్ యువత అధ్యక్షులు నరేష్ గౌడ్ నగేష్ యాదవ్ బిఆర్ఎస్వి ఇన్చార్జ్ శ్రీహరి నిజాముద్దీన్ సలావుద్దిన్ పాండు నాయక్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి మాజీ సర్పంచ్లు మాణిక్ రాములు దశరథ్ నగేష్ సిద్దన్న సంగమేష్ కరుణాకర్ సంఘన్న శేఖర్ రాములు నాయకులు యాద గౌడ్ శంభు ప్రసాద్ నబీమియా జైపాల్ శ్రీనివాస్ రెడ్డి రఫీ షబ్బీర్ రమేష్ పాషా రవి శివ తదితర నాయకులు పాల్గొన్నారు

ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం 18000 ఇవ్వాలి



సమస్త ప్రక్షాళన -కొండాపూర్సిఐటియు కొండాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో నేడు కొండాపూర్ మెడికల్ ఆఫీసర్ గారికి ఆశా వర్కర్ల సమస్యల సాధన కోసం డిసెంబర్ 15 నుంచి తలపెట్టిన నిరవధిక సమ్మె నోటీసును మెడికల్ ఆఫీసర్ గారికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మాజీ నాయకులు రాజయ్య బాబురావు లు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఆశా వర్కర్లుగా ప్రజలకు గర్భిణీలకు సేవలందిస్తున్న ఆశా వర్కర్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఫిక్స్డ్ వేతనం 18000 అధికారంలోకి వస్తే ఇస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని, ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొనడం జరిగిందని, అయినా అధికారంలోకి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ ఆశా వర్కర్లను కు మోసం చేసిందని అన్నారు, ఆశ వర్కర్లకు పిక్స్డ్ వేతనం 18000 రూపాయలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కలిపించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, ఏఎన్ఎం, జిఎన్ఎమ్ లు ట్రైనింగ్ చేసిన ఆశా వర్కర్లను ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని అన్నారు, ఆశలకు ప్రభుత్వం ప్రకటించిన అన్ని పథకాలు ఇవ్వాలని అన్నారు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలి, పారితోషకంలో సగం పింఛన్ ఆశా వర్కర్లకు ఇవ్వాలని కోరినారు, ప్రతిపక్షంలో కాంగ్రెస్ ఉన్నప్పుడు ఆశాలకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు కొండాపూర్ మండల కమిటీ డిమాండ్ చేస్తుందని అన్నారు ఈ డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నామని అన్నారు డిసెంబర్ 15 నాటికి సమస్యలు పరిష్కారం చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లు సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి తుల్జమ్మ, యూనియన్ నాయకులు విజేత, వినోద, ప్రమీల తదితర ఆశాలు ఉన్నారు

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.